www.prajavinikidi.com RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,70306545

సంపుటి - 2 సంచిక -180 బుధవారం 11 సెప్టెంబర్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



# పన్నుల్లో వాటా పెంచండి


## 16వ ఆర్థిక సంఘం భేటీలో సిఎం రేవంత్

హైదరాబాద్, సెప్టెంబర్ 10,ప్రజావినికిడి:
దేశంలోనే తెలంగాణ యంగెస్ట్ స్టేట్అని.. మా రాష్ట్రాన్ని ది ఫ్యూచర్ స్టేట్గా పిలుస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజాభవన్లో జరిగిన 16వ ఆర్థిక సంఘం సమావేశంలో రేవంత్ మాట్లాడుతూ.. దేశంలోనే తెలంగాణ వేగంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రమని పేర్కొన్నారు. మన దేశాభివృద్ధిలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. బలమైన పునాదులు, చక్కటి ఆర్థిక వ్యవస్థ ఉన్నప్పటికీ... ఆర్థికంగా తెలంగాణ అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని అన్నారు. భారీ రుణ భారం తెలంగాణకు సవాల్గా మారిందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారుమిగతాది 2లో...

- దేశంలోనే తెలంగాణ యంగెస్ట్ స్టేట్ - ఫ్యూచర్ స్టేట్గా అభివృద్ధి చేస్తున్నాం
- వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం - దేశాభివృద్ధిలో తెలంగాణ కీలక భూమిక
-రుణాన్ని రీ స్ట్రక్చర్ చేసే అవకాశం ఇవ్వాలి - వాటాను 41 నుంచి 50శాతానికి పెంచాలి

# కోఠి ఉమెన్స్ కాలేజీకి చాకలి ఐలమ్మ పేరు !

- చాకలి ఐలమ్మ మనవరాలు శ్వేతకు మహిళా కమిషన్లో చోటు
- ఆమె స్ఫూర్తితోనే పేదల భూములను కాపాడేందుకు ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చింది
- ధరణి ముసుగులో కొందరు భూములు గుంజుకునే కుట్ర చేశారు : సిఎం రేవంత్






హైదరాబాద్, సెప్టెంబర్ 10,ప్రజావినికిడి: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. కోఠిలోని మహిళా విశ్వవిద్యాలయానికి%ొ%. చాకలి ఐలమ్మ పేరు పెడతామని ప్రకటించారు. ఈరోజు సాయంత్రం రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ చరిత్ర ఎప్పటికీ మరువలేనిదన్నారు. ఆమె స్ఫూర్తితో మా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. అనంతరం చాకలి ఐలమ్మ కుటుంబాన్ని సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలిగా చాకలి ఐలమ్మ మనవరాలు శ్వేతను నియమిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్బాబు, ఉత్తమ్కుమార్రెడ్డి, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు.

# మోదీపై ద్వేషం లేదు..

## రాహుల్ గాంధీ

**టెక్సాస్ యూనివర్సిటి విద్యార్థులు, ఎన్ఆర్ఐలతో ఎంపీ భేటీ**

**మోదీతో విభేదిస్తా తప్ప ఆయనంటే ద్వేషం లేదన్న కాంగ్రెస్ అగ్రనేత**



హైదరాబాద్, సెప్టెంబర్ 10,ప్రజావినికిడి:
భారత ప్రధాని నరేంద్ర మోదీ అంటే తనకేమీ ద్వేషం లేదని కాంగ్రెస్ ఎంపీ, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఆయన ఆలోచనా విధానాన్ని విభేదిస్తాను తప్ప ఆయనను ద్వేషించడంలేదని వివరణ ఇచ్చారు. ఈమేరకు అమెరికాలోని టెక్సాస్ యూనివర్సిటీలో జరిగిన ఓ కార్యక్రమంలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. మోదీ ఆలోచనలు వేరు, తన ఆలోచనా విధానం వేరని రాహుల్ చెప్పారు. వాస్తవానికి కొన్ని విషయాల్లో ఆయన పట్ల తనకు సానుభూతి ఉందని అన్నారు.వినడానికి ఇది మీకు ఆశ్చర్యం కలిగించవచ్చు కానీ నిజం ఇదేనని, తనకు మోదీ అంటే ద్వేషం లేదని విద్యార్థులతో చెప్పారు. మోదీ వర్సెస్ రాహుల్ అంటూ పోల్చడం వంటి వాటితో ఎలాంటి ఉపయోగం ఉండదనేది తన అభిప్రాయమని రాహుల్ గాంధీ చెప్పారు. కాగా, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మూడు రోజుల పర్యటన కోసం అమెరికాకు వెళ్లారు. ఇందులో భాగంగా ఆదివారం డల్లాస్ లోని యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్ లో విద్యార్థులు, స్థానిక భారత సంతతి అమెరికన్లతో సమావేశమయ్యారు.

# 16న ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి

**సీఎంతో పాటు ఉపముఖ్యమంత్రి, మంత్రులు, పీసీసీ అధ్యక్షుడు హస్తిన వెళ్లే అవకాశం**

**మంత్రివర్గ విస్తరణపై ప్రధానంగా చర్చించే అవకాశం**

**సామాజిక సమీకరణాల నేపథ్యంలో వాయిదా పడుతున్న విస్తరణ**



హైదరాబాద్, సెప్టెంబర్ 10,ప్రజావినికిడి:
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి ఢిల్లీకి వెళ్లనున్నారు. ఈ నెల 16న ఆయన ఢిల్లీ పర్యటన ఖరారైంది. ఆయనతో పాటు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు కూడా వెళ్లే అవకాశాలు ఉన్నాయి.ఈ పర్యటనలో మంత్రివర్గ విస్తరణపై ప్రధానంగా చర్చించే అవకాశాలు ఉన్నాయి. అలాగే నామినేటెడ్ పోస్టుల భర్తీ, పీసీసీ కార్యవర్గ కూర్పు తదితర అంశాలపై పార్టీ అధిష్ఠానంతో చర్చించే అవకాశం ఉంది.పీసీసీ అధ్యక్ష పదవి, కేబినెట్ విస్తరణ వంటి అంశాలపై పార్టీ అధిష్ఠానం చాలా రోజులుగా కసరత్తు చేస్తోంది. ఇటీవలే అధ్యక్షుడిని నియమించారు. సామాజిక సమీకరణాల విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవడంతో కేబినెట్ విస్తరణ వాయిదా పడుతూ వస్తోంది.

# హుస్సేన్సాగర్లో గణేష్ నిమజ్జనానికి హైకోర్టు గ్రీన్ సిగ్నల్



**2021లో రూపొందించిన మార్గదర్శకాలను పాటించాలని సూచన**

**మట్టి, ఎకో ఫ్రెండ్లీ విగ్రహాలు మాత్రమే నిమజ్జనం చేయాలని స్పష్టం**

**ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను కృత్రిమ నీటి కుంటలలోనే నిమజ్జనం** 2లో.


# బీసీ రిజర్వేషన్ల నిర్ధారణకు మరో 3 నెలలు!

**రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థనకు ఓకే చెప్పిన హైకోర్టు**

**సుప్రీంకోర్టు నిర్దేశించిన ట్రిపుల్ టెస్ట్ మార్గదర్శకాల అమలుకు సమయం కావాలన్న సర్కారు**

**స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల కోసం పిటిషన్లు విచారణ మూడు నెలలపాటు వాయిదా**

**కొత్త సంవత్సరంలోనే స్థానిక సంస్థల ఎన్నికలు!**



హైదరాబాద్, సెప్టెంబర్ 10,ప్రజావినికిడి:
స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల నిర్ధారణకుగాను సుప్రీంకోర్టు నిర్దేశించిన ట్రిపుల్ టెస్ట్ మార్గదర్శకాల అమలుకు మరో మూడు నెలల సమయం పడుతుందని రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు తెలిపింది. మూడు నెలల్లో ప్రక్రియను పూర్తి చేస్తామని పేర్కొంది. దీంతో స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని, రాజ్యాంగబద్ధమైన, డెడికేటెడ్ బీసీ కమిషన్ను నియమించాలని దాఖలైన పిటిషన్లు మూడు నెలలకు వాయిదా పడ్డాయి. రాష్ట్రంలో బీసీల జనాభా వివరాలను సేకరించడానికి, సర్వేల నిర్వహణకు 'తెలంగాణ బీసీ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్'ను అధీకృత సంస్థగా ప్రభుత్వం గుర్తించడం రాజ్యాంగ వ్యతిరేకమంటూ తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాసగౌడ్, బీసీ రిజర్వేషన్లు కల్పించాలంటూ ఇతరులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారుమిగతాది 4లో...

# ముఖ్యమంత్రిది ఒంటెత్తు పోకడ



**యూట్యూబ్ చానళ్లు లేకుంటే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేదా?**

**సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్రావు**

**పెంట్లవెల్లిలో ఒక్క రైతుకి రుణమాఫీ జరగలేదు : కేటీఆర్** 2లో.

# ముఖ్యమంత్రిది ఒంటెత్తు పోకడ

షాద్‌నగర్ సెప్టెంబర్ 10,ప్రజావినికిడి:
యూట్యూబ్ జర్నలిస్టులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు తప్పుబట్టారు. యూట్యూబ్ చానళ్లు లేకపోతే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేదా ? అని ప్రశ్నించారు. జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సతీమణి అంత్యక్రియల్లో పాల్గొనేందుకు మంగళవారం బయలుదేరిన హరీశ్ రావు మార్గమధ్యలో షాద్‌నగర్ బైపాస్ రోడ్డులో కొద్దిసేపు ఆగారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిది ఒంటెత్తు పోకడ అని, యూట్యూబర్లపై ఆయన చేసిన వ్యాఖ్యలు సరికాదని అన్నారు. యూట్యూబర్లపై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు.. ఏరు దాటిన తర్వాత తెప్ప తగలేసిన చందంగా ఉన్నాయని విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధి విషయంలో విఫలమవుతున్న సీఎం రేవంత్‌రెడ్డికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. కాగా, రుణమాఫీ అంశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెబుతున్న మాటలు బూటకమని, నాగర్‌కర్నూల్ జిల్లాలోని పెంట్లవల్లి గ్రామంలోని 499 మంది రైతుల్లో ఒక్కరికీ రుణ మాఫీ జరగలేదని మాజీ మంత్రి కేటీఆర్ ఎక్స్‌లో మంగళవారం ఓ పోస్ట్ చేశారు. ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే పెంట్లపల్లి రైతుల గోడు తీర్చాలని డిమాండ్ చేశారు.

# నేర విశ్లేషణ అభివృద్ధిలో తెలంగాణ ముద్ర

## కేంద్ర హెూం మంత్రి నుంచి అవార్డు స్వీకరణ




న్యూఢిల్లీ సెప్టెంబర్ 10,ప్రజావినికిడి:
సైబర్ నేరాల కట్టడే లక్ష్యంగా రూపొందించిన నేర విశ్లేషణ మాడ్యూల్ 'సమన్వయ' అభివృద్ధిలో తెలంగాణ పోలీసుశాఖ చూపిన ప్రతిభకు కేంద్ర హెూంశాఖ అవార్డును ప్రదానం చేసింది న్యూ ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో భారత సైబర్ క్రైం కో-ఆర్డినేషన్ సెంటర్(ఐ4సీ) మొదటి వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా చేతుల మీదుగా సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయెల్ మంగళవారం ఈ అవార్డు అందుకున్నారు. నేర గణాంకాల విశ్లేషణ, నేరాల మధ్య ఉన్న పోలికల ఆధారంగా వాటిని అనుసంధానించడం, నేరగాళ్ల నెట్‌వర్క్‌ను గుర్తించడం, దేశవ్యాప్తంగా ఉన్న చట్ట సంబంధ విభాగాలను సమన్వయం చేసుకోవడంలో రాష్ట్ర పోలీసులు పోషిస్తున్న పాత్రను గుర్తించిన కేంద్రం ఈ అవార్డుకు ఎంపిక చేసింది. ప్రతిష్ఠాత్మకమైన అవార్డు సొంతం చేసుకున్నందుకు సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు డీజీపీ జితేందర్ అభినందనలు తెలిపారు.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మరువలేం

## వర్ధంతి సందర్భంగా కెసిఆర్ నివాళి



హైదరాబాద్, సెప్టెంబర్ 10,ప్రజావినికిడి: తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చిట్యాల ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె పోరాట స్ఫూర్తిని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్మరించుకున్నారు. తెలంగాణ మహిళాశక్తికి, బహుజన ధీరత్వానికి ఐలమ్మ ప్రతీకగా నిలిచారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకోసం సాగిన ఉద్యమంలో వారి పోరాట స్ఫూర్తి ఇమిడివున్నదని తెలిపారు. ప్రజావ్యతిరేక పాలనపై ధిక్కారాన్ని ప్రకటించిన చాకలి ఐలమ్మ ప్రతిఘటనా తత్వం ఎల్లవేళలా ఆదర్శమని కేసీఆర్ చెప్పారు. ఐలమ్మ స్ఫూర్తిని కొనసాగించేదిశగా ఆమె జయంతిని తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఏటా అధికారికంగా నిర్వహించాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయించిందని వెల్లడించారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని హరీశ్ రావు అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వారికి ఘనంగా నివాళు లర్పించారు. నాటి తెలంగాణ సాయుధ పోరాట కాలంలో ఆ యోధురాలు ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికీ ఎంతో స్ఫూర్తి అని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం చాకలి ఐలమ్మ త్యాగాలకు గుర్తుగా వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించి అమలు చేసింది. భావితరాలకు ఆ మహనీయురాలి చరిత్ర తెలువాలని పాఠ్యాంశంగా పెట్టి గౌరవించిందని ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.

# భద్రాచలం వద్ద మళ్లీ పెరిగిన వరద

## మొదటి ప్రమాద హెచ్చరిక జారీ



భద్రాచలం, సెప్టెంబర్ 10,ప్రజావినికిడి:భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం మళ్లీ పెరుగుతున్నది. గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ఎగువన నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతున్నది. దీంతో సోమవారం నుంచి వరద ప్రవాహం క్రమంగా పెరుగుతూ వస్తున్నది. మంగళవారం ఉదయం 45 అడుగులు దాటింది. దీంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను జారీచేశారు. ప్రస్తుతం భద్రాచలం వద్ద 9 లక్షల 46 వేల 412 క్యూసెక్కుల వరద నీరు దిగువకు విడుదలవుతోంది. వరద మరింత పెరిగే అవకాశం ఉండడంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీచేశారు. కాగా, భారీ వర్షాలతో ప్రాజెక్టులన్నీ నిండుకుండలుగా మారాయి. దీంతో అధికారులు గేట్లు ఎత్తి వరద నీటిని దిగువకు విడుదల చేస్తుండటంతో గోదావరి వరద అంతకంతకూ పెరుగుతున్నది. ఇంద్రావతి, ప్రాణహిత నదుల నుంచి గోదావరిలోకి లక్షల క్యూసెక్కుల వరద వస్తున్నది. చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టుకు ఛత్తీస్‌గఢ్? నుంచి పెద్ద ఎత్తున వరద నీరు వచ్చి చేరుతున్నది. సోమవారం నుంచి లక్షన్నర క్యూసెక్కుల నీటిని దిగువన ఉన్న గోదావరిలోకి అధికారులు విడుదల చేస్తున్నారు. కాగా, గోదావరి ప్రవాహం 48 అడుగులకు చేరితే రెండో ప్రమాద హెచ్చరికను జారీచేయనున్నారు.

# పన్నుల్లో వాటా పెంచండి

(మొదటి పేజి తరువాయి)



. గత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి రుణ భారం రూ.6.85 లక్షల కోట్లకు చేరుకుందన్నారు. ఇందులో బడ్జెట్ రుణాలతో పాటు ఆఫ్-బడ్జెట్ రుణాలు ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గత పదేళ్లలో మౌలిక ప్రాజెక్టులకు నిధుల సమీకరణకు ప్రభుత్వం భారీగా అప్పులు తీసుకుందని పేర్కొన్నారు. దీంతో ఇప్పుడు రాష్ట్ర ఆదాయంలో ఎక్కువ భాగం రుణాన్ని తిరిగి చెల్లించడానికే వెచ్చించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రుణాలు, వడ్డీ చెల్లింపులు సక్రమంగా నిర్వహించకపోతే రాష్ట్ర పురోగతిపై ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో రుణాల సమస్యను పరిష్కరించేందుకు మాకు తగిన సహాయం, మద్దతు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. రుణాన్ని రీ స్ట్రక్చర్ చేసే అవకాశం ఇవ్వాలని.. లేదా మాకు అదనపు ఆర్థిక సహాయాన్ని అందించాలని రేవంత్ పేర్కొన్నారు. కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు పంపిణీ చేసే నిధుల వాటాను 41 శాతం నుంచి 50శాతానికి పెంచాలన్నారు. అన్ని రాష్ట్రాల తరపున ఈ డిమాండ్‌ను మీ ముందు ఉంచుతున్నామన్నారు. ఈ డిమాండ్ ను మీరు నెరవేర్చితే.. దేశాన్ని 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చాలని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఎంచుకున్న లక్ష్య సాధనకు తాము సంపూర్ణంగా సహకరిస్తామన్నారు. తెలంగాణను తాము ఒక ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామని రేవంత్ అన్నారు. తెలంగాణకు తగినంత సహాయం అందించాలని.. దేశాన్ని ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చడంలో మా వంతు బాధ్యతను నేరవేరుస్తామన్నారు. ఫిస్కల్ ఫెడరలిజాన్ని బలోపేతం చేయడంలో మీ మద్దతు కోరుతున్నామని తెలిపారు. తెలంగాణ ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేందుకు మీ సిఫారసులు ఉపయోగపడతాయని మేం నమ్ముతున్నామని రేవంత్ పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి సహాయం అందించాలని డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క 16వ ఆర్థిక సంఘాన్ని కోరారు. నేడు ప్రజా భవన్‌లో నిర్వహిస్తున్న 16వ ఫైనాన్స్ కమిషన్ సమావేశంలో భట్టి మాట్లాడుతూ.. పన్నుల నుంచి తెలంగాణకు వచ్చే ఆదాయం వాటాను 41శాతం నుంచి 50శాతానికి పెంచాలని కోరారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ రాష్ట్రానికి జీవరేఖ లాంటివని.. ఈ రాష్ట్ర ప్రజలకు ఆర్థిక భరోసాలు, అధిక భద్రతను కల్పిస్తాయన్నారు. కేంద్ర పథకాలను వినియోగించుకోవాలంటే తరచూ కఠినమైన నిబంధనలు విధిస్తున్నారన్నారు. ఫలితంగా కేంద్ర ప్రాయోజిక పథకాలను పొందడంలో రాష్ట్రాలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయన్నారు. రాష్ట్రాలు తమ అవసరాలు కనుగుణంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను రూపొందించడానికి స్వయం ప్రతిపత్తిని అందించాలని భట్టి కోరారు. తెలంగాణ రాష్ట్రం కీలక దశలో ఉన్నదని... వేగంగా అడుగులు వేస్తోందన్నారు. గత ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి 6.85 లక్షలకోట్లకు పైగా రుణపారంతో సతమతం అవుతున్నదన్నారు. సెస్‌లు, సర్ చార్జీల్లో రాష్ట్రాలకు వాటా ఇవ్వాలన్నారు. స్థూల పన్ను ఆదాయంలో రాష్ట్రాల వాటా తక్కువగా ఉన్నదని పేర్కొన్నారు. సంక్షేమ కార్యక్రమాలను బలోపేతం చేయడం మౌలిక సదుపాయాల కల్పన ద్వారా అంతరాలను పరిష్కరించడానికి అవకాశం ఉందన్నారు. ఇది తెలంగాణ డిమాండ్ కాదని.. అన్ని రాష్ట్రాలకు సంబంధించినదని పేర్కొన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రమని... చారిత్రిక కారణాల వల్ల అసమాన అభివృద్ధి ఇక్కడ ఉన్నదని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. తలసరి ఆదాయం ఎక్కువ ఉన్నప్పటికీ సంపద, ఆదాయం మధ్య పెద్ద అంతరం ఉందని వెల్లడించారు. ఇలాంటి అసమానతల మూలంగానే రాష్ట్ర సాధన ఉద్యమం ప్రారంభమైందన్నారు. సమానతల పరిష్కారానికి మౌలిక సదుపాయాలు, సంక్షేమ రంగంపై గణనీయంగా ఖర్చు చేయాల్సి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.

# హుస్సేన్‌సాగర్‌లో గణేష్ నిమజ్జనానికి హైకోర్టు గ్రీన్ సిగ్నల్



హైదరాబాద్, సెప్టెంబర్ 10,ప్రజావినికిడి:
హుస్సేన్‌సాగర్‌లో నిమజ్జన వేడుకలపై రాష్ట్ర హైకోర్టు స్పష్టత ఇచ్చింది. 2021లో రూపొందించిన మార్గదర్శకాలనే పాటించాలని సూచించింది. మట్టి, ఎకో ఫ్రెండ్లీ విగ్రహాలు మాత్రమే నిమజ్జనం చేయాలని ధర్మాసనం స్పష్టం చేసింది. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ (పివోపి) విగ్రహాలను జిహెచ్ఎంసపి ఏర్పాటు చేసిన కృత్రిమ నీటికుంటలోనే నిమజ్జనం చేయాలని ఆదేశించింది. గత రెండేళ్లలో హైకోర్టు ఆదేశాలను ధిక్కరించారని పిటిషనర్ మామిడి వేణమాధవ్ పేర్కొన్నారు. దీనిపై స్పందించిన న్యాయస్థానం, ధిక్కరణ పిటిషన్ ఇంత ఆలస్యంగా ఎందుకు వేశారని కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. 2021లో రూపొందించిన మార్గదర్శకాల ప్రకారం నిమజ్జనాలు జరగట్లేదని పిటిషనర్ పేర్కొన్నారు.
నిమజ్జనాల కోసం ట్యాంక్ బండ్‌పై భారీ క్రేన్లు నిలుపుతున్నారని, వీటి వల్ల ట్యాంక్ బండ్‌కు ముప్పు ఉందని వెల్లడించారు. వాదనలు విన్న న్యాయస్థానం, 2021లో రూపొందించిన మార్గదర్శకాల ప్రకారమే నిమజ్జనాలు జరపాలని తేల్చి చెప్పింది. వాదనలకు తగిన ఆధారాలను చూపించాలని పిటిషనర్‌ను హైకోర్టు ఆదేశించింది. గత రెండేళ్లలో మార్గనిర్దేశకాలను ఉల్లంఘించినట్లు భావిస్తే ఇంత ఆలస్యంగా హైకోర్టును ఎందుకు ఆశ్రయించారని ఆగ్రహం వ్యక్తం చేసింది. గణేశ్ విగ్రహాల నిమజ్జనానికి సంబంధించి 2021లోనే మార్గనిర్దేశకాలున్నాయని, 2022లో జరిగిన విచారణ సందర్భంగా నిమజ్జనంపై పిటిషనర్‌తో పాటు హైకోర్టు సైతం సంతృప్తి వ్యక్తం చేసిందని ధర్మాసనం వెల్లడించింది. హుస్సేన్ సాగర్‌లో కేవలం మట్టి గణపతులు, పర్యావరణహిత విగ్రహాలు మాత్రమే నిమజ్జనం చేయాలని మార్గనిర్దేశకాలున్నాయని పేర్కొంది.
పివోపి విగ్రహాలను సహజ జలవనరుల్లో నిమజ్జనం చేయొద్దని ఆదేశాలు జారీ చేసింది. ట్యాంక్‌బండ్ మీద నుంచి కాకుండా ఎన్టీఆర్ మార్గ్, పీవీ మార్గ్, సంజీవయ్య పార్కుల పరిసరాల్లో విగ్రహాలను నిమజ్జనం చేయాలని తెలిపింది. ఇప్పుడు జరిగే నిమజ్జనంలో కోర్టు ఉత్తర్వులు ఉల్లంఘిస్తున్నారని భావిస్తే ఆధారాలతో సహా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసుకోవచ్చని పిటిషనర్‌కు హైకోర్టు సూచించింది. ఈ మేరకు వేణుమాదవ్ దాఖలు చేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించింది.

# పెంట్లవెల్లి రైతుల గోడు తీర్చండి!

**పెంట్లవెల్లి పరిధిలో ఒక్కరికీ కాని రుణమాఫీ**

**ముఖ్యమంత్రి మాటలు పచ్చి బూటకం**

**పావుశాతం కూడా చేయకుండా వందశాతం చేశామంటూ పోజులు**

**గురుకులాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయండి : కేటీఆర్**



నాగర్ కర్నూలు సెప్టెంబర్ 10,(జర్నలిస్ట్ వార్త):
జిల్లాలోని పెంట్లవెల్లిలో ఉన్న 499 మంది రైతుల్లో ఒకరికీ రుణమాఫీ కాకపోవడం పచ్చిమోసం కాక మరేమిటని మంగళవారం ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. డిసెంబర్ నుంచి ఆగస్టు 15 వరకు డెడ్‌లైన్లు పెట్టిన సీఎం.. నేటివరకూ వీరికి రుణమాఫీ ఎందుకు కాలేదో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. పావుశాతం కూడా మాఫీ చేయకుండా వందశాతం అయిపోయినట్టు ముఖ్యమంత్రి పోజులు కొడుతున్నారని విమర్శించారు. ఆయనకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే వెంటనే పెంట్లవెల్లి రైతుల రుణాలను మాఫీ చేసి వారి గోడు తీర్చాలని డిమాండ్ చేశారు.
మరోవైపు గురుకులాల్లో విద్యార్థులు వరుసగా అస్వస్థతకు గురవుతున్న నేపథ్యంలో గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత రెండు రోజుల్లో సిర్పూర్‌లో 35 మంది గురుకుల విద్యార్థులు జ్వరాలబారిన పడ్డారని ఎక్స్ వేదికగా ఆందోళన వ్యక్తం చేశారు. బాగాలేని విద్యార్థులను తల్లిదండ్రుల వద్దకు పంపి చేతులు దులుపుకోవడం అంటే బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడమేనని పేర్కొన్నారు. ఇంత జరుగతున్నా సీఎం రేవంత్‌రెడ్డి మాత్రం కనీసం స్పందించడం లేదని ధ్వజమెత్తారు.
కాంగ్రెస్ ఇచ్చిన హామీలను గాలికొదిలి, బీఆర్ఎస్ పథకాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రతాపం చూపుతుందని కేటీఆర్ పేర్కొన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదోడి బతుకు ఆగమాగమైందని విమర్శించారు. తాము ప్రకటించిన గృహజ్యోతికి తూట్లు పొడిచిన కాంగ్రెస్, ఇప్పుడు బీఆర్ఎస్ అమలు చేసిన 20 వేల లీటర్ల ఉచిత మంచినీటి పథకంపై కుట్రలు చేయడం సిగ్గుచేటని పేర్కొన్నారు. ఒకవైపు రుణమాఫీ కాలేదంటూ రుణాలు చెల్లించాలని రైతులకు నోటీసులు, మరోవైపు నిరుపేదల ఇండ్లకు హైడ్రా నోటీసులు, ఇప్పుడు నల్లా బిల్లులంటూ డోర్లకు బిల్లులు అతికియ్యడం ఏమిటని ప్రశ్నించారు.

# నిబంధనల ప్రకారం నడుచుకుంటా

## పార్టీ మారిన ఎమ్మెల్యేల వ్యవహారంపై స్పీకర్ కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్, సెప్టెంబర్ 10,ప్రజావినికిడి:
పార్టీ ఫిరాయింపుల్లో కోర్టు తీర్పుపై తాము నిబంధనల ప్రకారం నడుచుకుంటామని తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. తాను తీసుకునే నిర్ణయం రాబోయే కాలంలో తెలుస్తుందని చెప్పినట్లు సమాచారం. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో బీఆర్ఎస్, బీజేపీలు పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని హైకోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో ఇరువైపుల వాదనలు విన్న హైకోర్టు పార్టీ మారిన ఎమ్మెల్యేలపై 4 వారాల్లోగా చర్యలు తీసుకోవాలని స్పీకర్ కార్యాలయాన్ని ఆదేశించింది.
ఒకవేళ చర్యలు తీసుకోకుంటే సుమోటోగా తీసుకుంటాని కోర్టు తెలిపింది. కాగా పార్టీ మారిన ఎమ్మెల్యేలపై హైకోర్టు ఇచ్చిన ఈ తీర్పుపై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ స్పందించారు. పార్టీ ఫిరాయింపుల కేసు కోర్టు పరిధిలో ఉందని, పార్టీ మారిన వారిపై చర్యలకు కోర్టు నాలుగు వారాల గడువు ఇచ్చిందన్నారు. కాగా స్పీకర్ తీసుకునే నిర్ణయంపై పార్టీ మారిన ఎమ్మెల్యేలతో పాటు ఆయన అనుచరులలో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
బుధవారం 11 సెప్టెంబర్ 2024

## పద్మాలయ నగర్ కాలనీలో గణేష్ మండపం దగ్గర మునగాల వీరారెడ్డి శిరీష ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం





ప్రజావినికిడి,(హయత్ నగర్):హయత్ నగర్ డివిజన్ పద్మలయ నగర్ కాలనీలో గణేష్ ఉత్సవ కమిటీ మండపం దగ్గర మునగాల వీరారెడ్డి శిరీష దంపతుల ఆధ్వర్యంలో 1000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన ప్రభు మునగాల వీరారెడ్డి శిరీష మాట్లాడుతూ, వినాయక చవితి పండుగ సందర్భంగా మండపం దగ్గర అన్నదానం చేయడం చాలా సంతోషంగా ఉందని ఆ గణేష్ ని ఆశీస్సులు మా కుటుంబం పై ఎల్లప్పుడూ ఉండాలని ప్రజలందరూ కాలనీవాసులందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆ గణేష్ ని వేడుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మునికుంట్ల అంజయ్య గౌడ్. రాజేంద్రప్రసాద్ చంద్రారెడ్డి నరసింహులు కాలనీవాసులు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదిరులు పాల్గొన్నారు.ం

## నూతనంగా పిసిసి అధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసిన షేక్ రఫీయ బేగం..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజక వర్గంతెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిసిసి అధ్యక్షులుగా నియమితులైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియ చేసిన మహిళా కాంగ్రెస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనరల్ సెక్రెటరీ షేక్ రఫియ బేగం, డివిజన్ అధ్యక్షురాలు కోటేశ్వరి మెడిటేషన్ టీచర్ రమా మూడు డివిజన్ నాయకులు షేక్ బికన్న,తదితరులు కలిసి శు భాకాంక్షలు తెలిపారు.

## గుర్రాల లక్ష్మమ్మ లక్ష్మయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్న దాన కార్యక్రమం..



ప్రజావినికిడి,(భువనగిరి):(భువనగిరి పట్టణంలోని ప్రగతి నగర్ కాలనీలో వీర శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన విగ్నేశ్వరుని మండపం వద్ద గుర్రాల లక్ష్మమ్మ లక్ష్మయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం గుర్రాల జంగయ్య లావణ్య గుర్రాల శీను సంతోష్ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వీర శివాజీ యూత్ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓల్డ్ ఏజ్ హెూమ్ కు టెలివిజన్ బహుకరణ..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):సెప్టెంబర్ 10:తమ సొంతవారి నిరాదరణ వలన నిరాశ్రయులై,మా ఓల్డ్ ఏజ్ హెూమ్ నందు ఆశ్రయం పొంది నిరాశ నిస్పృహలతో కాలం వెళ్లదీస్తున్న వృద్ధులు,వయో వృద్ధుల పట్ల సాభూతితో వారు సంతోషముగా కాలక్షేపము చేయుటకు శ్రీ ఆనంద స్వామి సీఈఓ, భువనేశ్వరి ప్రాపర్టీస్ ఎంతో దయతో వనస్థలిపురం నందు ఓల్డ్ ఏజ్ హెూమ్ వృద్ధుల కొరకు 65" డిజిటల్ టెలివిజన్ ను బహుకరించారు.టీవీ లోని ప్రోగ్రామ్స్ చూస్తూ ఏంతో సంతోషంగా కాలం గడుపుతున్న వృద్ధులు,తాము ఆనందముగా వుండటం కొరకు విలువైన బహుమతిని అంద జేసిన,శ్రీ ఆర్ ఆనంద స్వామి గారికి వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు ఆయురారోగ్యా. ఐశ్వర్యాలు ప్రసాదించాలని కోరుకుంటూ తమ శుభాశీస్సులు తెలియచేశారు.వారు ప్రారంభించిన భువనేశ్వరి ప్రాపర్టీస్ ప్రాజెక్టు డెవలప్మెంట్ సి ఈఓశ్రీ ఆర్ ఆనంద స్వామి,డైరెక్టర్ ప్రణీత్ వారి ప్రయత్నాలు ఫలించి,వారు ఆశించిన విధముగా అభివృద్ధి చెందాలని ఓల్డ్ ఏజ్ హెూమ్ నిర్వాహకులు పెద్ది శంకర్ పేర్కొన్నారు.

## ఘనంగా తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీర నారి చాకలి ఐలమ్మ వర్ధంతి..

ప్రజావినికిడి,(మెట్టుగూడ):
బిజెపిరజక సెల్ రాష్ట్ర కన్వీనర్ మల్లేశ్వరపు రాజేశ్వరి ఆధ్వర్యంలో చాకలిఐలమ్మ విగ్రహం ను ట్యాంక్ బండ్ మీద ఏర్పాటు చేయండి తెలంగాణ పోరాట యోధురాలు వీర నారి చిట్యాల ఐలమ్మ చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి ని బిజెపి ఓబి సిమోర్చా రజక సెల్ కన్వీనర్ శ్రీమతి మల్లేశ్వరపు రాజేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించడమైనది.
సికింద్రాబాద్ లోని మెట్టుగూడ చౌరస్తా లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బిజెపి ఓబిసిమోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనందగౌడ్,బిజెపి అసెంబ్లీకన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి, సికింద్రాబాద్ జిల్లా హరి,శారద ఆకారం రమేష్ ఓబిసి మోర్చా కోశాధికారి, సరోజ,అనూష రాజమణి సర్వేష్ రజక సెల్ కో కన్వీనర్ బి జె పి నాయకులు అనేక మంది ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.
ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ,ఒక అణగారిన కులంలో పుట్టిన మహనీయమైన మహిళ విరనారి చాకలి ఐలమ్మ అని ఆమె స్ఫూర్తి మహిళ లోకానికి ఇప్పుడు వచ్చే తరాలకు కూడా ఆమె స్ఫూర్తిని ఆమె చరిత్రను ముందుకు తీసుకుపోవాలని ఆమె కుమనము గణ నివాళి అర్పించాలని అన్నారు.అయన మాట్లాడుతూ, వీరనారి చాకలి ఐలమ్మ లాంటి మహనీయురాలు కి వందనం ఆమె ఆనాడు నైజాం దొర లను



ఎదిరించినందుకు ఏమో ఈరోజు పది సంవత్సరాలు దొర పాలన కూడా ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంక్ మీద పెట్టలేదు కానీ వర్ధంతి అలాగే జయంతి ల పేరుతో ఒక రవీంద్రభారతి లో ప్రోగ్రాం లు మాత్రం చేస్తున్నారు.కానీ కార్యక్రమం ను చాకలి ఐలమ్మ విగ్రహమును ట్యాంక్ బండ్ మీద పెట్టి చేస్తే అది మీరు మా జాతికి ఇచ్చే గౌరవంగా భావిస్తాము మేముచాకిరేవులో సబ్బు వలె కరిగిపోతున్నాయి మా జీవితాలు కరిగిపోతున్న మీకు ఎవరికి అవసరం లేదు. బడ్జెట్ అని పెడుతున్నారు.కానీ ఆ బడ్జెట్ ను పూర్తిగా ఖర్చు చేయడం లేదు గతం లో బి రఆర్ ఎస్ ప్రభుత్వం ఐలమ్మ కు ఏమి చేయలేదు కావున ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం అయిన ట్యాంక్ బండ్ పైన ఐలమ్మ విగ్రహం జయంతి వరకు ప్రతిష్టించి నిజంగా ఐలమ్మ మీద ఉన్న చిత్తశుద్ధి ని చాటుకోవాలని అప్పుడే మీరు ఐలమ్మ కు సమున్నత గౌరవంగా భావిస్తామని తెలిపారు.
కేవలం 15 లక్షల రూపాయలు డబ్బు కేటాయించి వర్ధంతి అలాగే జయంతులను నిర్వహించడం వల్ల ఐలమ్మ అవమానపరచినట్లే అని బిజెపి ఓబిసి మోర్చా రజక సెల్ కన్వీనర్ శ్రీమతి మల్లేశ్వరపు రాజేశ్వరి విమర్శించారు.

## చాకలి ఐలమ్మ ధైర్య సాహసాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం..

### తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ.. పెద్దతూప్రా లో ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు..

### ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన శంషాబాద్ మండల మాజీ ఎంపిపి దిద్యాల జయమ్మ శ్రీనివాస్...





ప్రజావినికిడి, (శంషాబాద్):సెప్టెంబర్ 10, చాకలి ఐలమ్మ ధైర్య సాహసాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం అని శంషాబాద్ మండల మాజీ ఎంపిపి దిద్యాల జయమ్మ శ్రీనివాస్ అన్నారు.శంషాబాద్ మండలంలో పెద్దతూప్రా గ్రామంలో రజాకా సంఘం వారి ఆధ్వర్యంలో భూమికోసం, భుక్తికోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం పోరడి తెలంగాణ ప్రజాల తెగువను,పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటినా నిప్పుకణిక తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి కార్యక్రమానికీ ముఖ్య అతిథిగా శంషాబాద్ మండల మాజీ ఎంపిపి దిద్యాల జయమ్మ శ్రీనివాస్ పాల్గొని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమములో గ్రామ అధ్యక్షుడు డి. నర్సింహ,సోసైటీ బ్యాంక్ డైరెక్టర్ డి గౌతమ్,సీనియర్ నాయకులు ఎస్ అశోక్,బి.అంజయ్య, డి.అంజయ్య, నారాయణ,పోచయ్య, కుమార్,స్వామి, విద్యాచరణ్, అంజయ్య,డి.శేఖర్, ఎమ్.డి ఆజం, శంకరయ్య,రాములు, కిష్టయ్య,డి. అంజయ్య,జి. బాలయ్య,ఎన్ శంకరయ్య,టి. నర్సింహ, శ్రీను,బలవంత రెడ్డి, రాజు,సిద్ధార్థ, ఆంజనేయులు, శశికాంత్,శ్యామ్, సతీష్,జె రాజు,శేఖర్, రాఘవేంద్ర,ప్రవీణ్, శ్రీకాంత్,రమకాంత్, శ్రీశైలం,భరత్,నరేష్ గ్రామస్థులు తధితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ లో గంజాయి తరలిస్తున్న అంతర్రాష్ట్ర ముఠా అరెస్ట్..

### సీజ్ చేసిన గంజాయిని 88లక్షల విలువ


### ఔటర్ రింగ్ రోడ్డు ఎక్సిట్ నెంబర్ 17 వద్ద గంజాయి తరలించే ముఠా అరెస్ట్..

### ఐదుగురు అదుపులో,మరో ఇద్దరు పరారీలో...

### రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్..








ప్రజావినికిడి, (శంషాబాద్):సెప్టెంబర్ 10, రాజేంద్రనగర్ పోలీసులతో పాటు సైబరాబాద్ ఎస్ ఓ టి పోలీసులు ఆపరేషన్ నిర్వహించి అంతరాష్ట్ర గంజాయి ముఠాను పోలీసులు అదుపులో తీసుకున్నారు. రాజేంద్రనగర్ డిసిపి శ్రీనివాస్ మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు.ఔటర్ రింగ్ రోడ్డు ఎక్సిట్ నెంబర్ 17 వద్ద గంజాయి తరలిచే ముఠాను పట్టుకున్నాం అని తెలిపారు.ముఠా లోని ఐదుగురు నిందితులను పట్టుకున్నాం అని సచిన్ ఠాగూర్ సింగతో పాటు వినోద్ అనే వ్యక్తలు ఈ ముఠాలో కీలక నిందితులు ఇద్దరూ కలిసి గత ఐదు సంవత్సరాలుగా గంజాయి విక్రయిస్తున్నారని ఇద్దరు గంజాయిని అరకులో కొని ఉత్తరప్రదేశ్ తో పాటు మహారాష్ట్రలో విక్రయిస్తారని అరకులో రాజు అనే వ్యక్తి దగ్గర గంజాయి కొని ఉత్తరప్రదేశ్ లోని ప్రతాప్ ఘడ్ జిల్లా కు తరలిస్తారని ప్రతాప్ ఘడ్ లో గంజాయిని అమిత్ సింగ్ అనే వ్యక్తి రిసీవ్ చేసుకుంటాడు అతని ద్వారా ఉత్తరప్రదేశ్ లోని పలు ప్రాంతాలతో పాటు మహారాష్ట్రకు గంజాయి చేరుతుంది. సచిన్ సింగ్ ఉత్తరప్రదేశ్ లో సునీల్ సింగ్ అనే వ్యక్తితో ఒక కంట్రీమేడ్ వెపన్ కొన్నాడు.అరకు నుండి గంజాయి తరలింపు కోసం ముంబై నుండి మరో ముగ్గురిని రప్పించాడు.
నదీమ్ సలీం తో పాటు మరొక వ్యక్తిని ముంబై నుండి గంజాయి సప్లై కోసం సచిన్ రప్పించాడు.నదీమ్ సలీం తో పాటు మరొక వ్యక్తి ఏడవ తేదీ విజయవాడ వచ్చారు. వస్తూ వస్తూ ముంబై నుండి రెండు కార్లను తీసుకొచ్చారు. అక్కడినుండే కార్లు ఏడుగురు అరకు వెళ్లారు.అరకులో రాజు వద్ద 254 కేజీల గంజాయినీ కొని కారులో హైదరాబాద్ మీదుగా తరలించే ప్రయత్నం చేశారు.ఒక వాహనానికి ఒరిస్సా నెంబర్ ప్లేట్ తగిలించి అందులోని మొత్తం గంజాయి ప్యాక్ చేసి తరలించారు.మరొక వాహనం ఎంజాయ్ తరలించే వాహనానికి ఎస్కార్ట్ గా ముందు వెళ్తోంది.ఔటర్ రింగ్ రోడ్డు ఎక్సెట్ నెంబర్ 17 వద్ద గంజాయిని వేరొక వాహనంలో తరలించే ప్రయత్నం చేశారు.అదే సమయంలో స్థానికులు అనుమానం వచ్చి పోలీసులకు సమాచారం అందించారు. సమయానికి చేరుకొని ఐదుగురుని అదుపులోకి తీసుకున్నారు మరో ఇద్దరు పరారీలా ఉన్నారని తెలిపారు. ఉదయం నుండి ఫైరింగ్ జరిగింది అని వార్తలు వస్తున్నాయని వాస్తవానికి నిందితులను పట్టుకునే క్రమంలో ఎలాంటి ఫైరింగ్ జరగలేదు సీజ్ చేసిన గంజాయిని కిలో 38000 చొప్పున కొన్నారు.మొత్తం 88 లక్షల విలువ ఉంటుందని ఐదుగురిని కోర్టులో హాజరపరచుతం. ఇద్దరి కోసం ప్రత్యేక టీం ఏర్పాటు చేస్తాం నిందితులను కష్టడిలోకి తీసుకొని గత నేర చరిత్రపై దర్యాప్తు చేస్తాం మూడు నెలల్లో మూడుసార్లు అరకు నుండి నిందితులు గంజాయి అయిన రవాణా చేశారని తెలిపారు.

# సీఎం ను కలిసిన ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్

## మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మాజీ.ఎంపీపీ శివ శంకర్ గౌడ్

**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
హైదరాబాద్ అంబెడ్కర్ భావన్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలసిన ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్,నియోజకవర్గనికి ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సీఎం సానుకూలంగా స్పందించారు ఆయన పేరుకొన్నారు.



# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి..

## శంషాబాద్ డిసిపి రాజేష్..

**ప్రజావినికిడి,**
**(షాద్ నగర్)ప్రతినిధి,మల్చాలం రాము..**



గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని శంషాబాద్ డిసిపి రాజేష్ అన్నారు. మంగళవారం షాద్ నగర్ రాజస్తాని సేవా సంఘ్ ట్రస్ట్ రాంమందిర్ లో ఏర్పాటు చేసిన వినాయకుని పూజలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఆయనతో పాటు అడిషనల్ డిసి పిరాజ్ కుమార్,షాద్ నగర్ ఎసిపి రంగస్వామి,సి ఐ విజయ్ కుమార్ ఉన్నారు.బాల గణేష్ యూత్ అద్వర్యం లో వచ్చిన అతితులకు శాలువతో సత్కరించారు.డీసీపీ రాజేష్ మాట్లాడుతూ, పండుగలు ఆధ్యాత్మికతో ప్రశాంతం వాతావరణంలో పండుగలు,వేడుకలు జరుపుకోవాలి అని అన్నారు.నిమజ్జనం రోజున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండాలని సూచనలు చేశారు.ఈకార్యక్రమంలో నిర్వాహకులు శంకర్ లాల్ లావోటీ,రాదేశ్యం గోర్,జగదీష్ శర్మ, కృష్ణ కుమార్ గజానంద్ మరొటియా రామ్ చరిత మానస్ గ్రూప్ సభ్యులు బాల్ గణేష్ మండల యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# నేతన్నలకు రుణమాఫీ...

## ఎస్ హెచ్ జి చీరల ఉత్పత్తి పంపిణీ ఆర్డర్ చేనేత సంఘాలకే...

## ఐఐహెచ్ టి ని ప్రారంభించి కొండా లక్ష్మణ్ బాపూజీ నామకరణం చేసిన ముఖ్యమంత్రి...

### చేనేత,జౌళి శాఖామంత్రి తుమ్మల సహకారం,తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామర్తపు మురళి పోరాట కృషి వల్లనే...

### హర్షం వ్యక్తం చేసిన పద్మశాలి సంఘం రాష్ట్ర నేత మిట్టకోల సతీష్ కుమార్..

ప్రజావినికిడి,(హైదరాబాద్):
నేతన్నలకు 30 కోట్ల రుణమాఫీ చేసి,290 కోట్ల బకాయిలు విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మార్కండేయ పద్మశాలి సంఘం సూర్యాపేట అధ్యక్షులు మరియు రాష్ట్ర నాయకులు మిట్టకోల సతీష్ కుమార్ హర్షం వెలిబుచ్చారు. 63 లక్షల మంది స్వయం సహాయక బృందాల (ఎస్ హెచ్ జి) మహిళల కు ప్రతి సంవత్సరం రెండు చీరల చొప్పున పంపిణీ పథకాన్ని ప్రారంభించి ఆ ఆర్డర్ ను చేనేత సంఘాలకే ఇస్తామని ముఖ్యమంత్రి చెప్పడాన్ని సతీష్ కుమార్ స్వాగతించారు. ఐఐహెచ్ టి ని ప్రారంభించి కొండా లక్ష్మణ్ బాపూజీ నామకరణం చేసిన ముఖ్యమంత్రికి ఆయన కృతజ్ఞతలు చెప్పారు.హైదరాబాద్ లోని లలితకళాతోరణం లో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ ని ప్రారంభించిన సందర్భంగా చేనేత కార్మికులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించిన వరాల పట్ల సతీష్ కుమార్ హర్షం వెలిబుచ్చారు. తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామర్తపు మురళి కృషి వల్లనే ఈ కార్యక్రమం విజయవంతమైందని మార్కండేయ పద్మశాలి సంఘం సూర్యాపేట అధ్యక్షులు మరియు రాష్ట్ర నేత మిట్టకోల సతీష్ కుమార్ అభినందించారు. సహకార సంఘాల ఎన్నికల నిర్వహణకు కార్యాచరణను సిద్ధం



చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించడం శుభపరిణామమని మిట్ట కోల సతీష్ కుమార్ అన్నారు. రాష్ట్రంలో 63 లక్షల మంది స్వయం సహాయక సంఘాల ఒక్కో సభ్యురాలికి రెండు చీరలు చొప్పున పంపి పంపిణీ చేయాలని నిర్ణయించి ఏడాదికి కోటి 30 లక్షల చీరల ఉత్పత్తి ఆర్డర్లను నేత కార్మికులకు ఇవ్వాలని ముఖ్యమంత్రి నిర్ణయించడం శుభ పరిణామమని అన్నారు. ముఖ్యమంత్రి ప్రారంభించిన ఐఐహెచ్ టీ తో ఇకముందు రాష్ట్ర విద్యార్థులు పురుగు రాష్ట్రాలైన ఏపీ, ఒడిశాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండదని సతీష్ అన్నారు.ఇనిస్ట్యూట్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వాన్ని సమన్వయపరిచి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ ని సాధించడం నేతన్నల పట్ల ముఖ్యమంత్రికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని సతీష్ కుమార్ కొనియాడారు. విద్యార్థుల సమయం వృధా కాకుండా తెలుగు విశ్వవిద్యాలయంలో తాత్కాలికంగా ఈ ఏడాది నుంచి తరగతులు ప్రారంభించి వచ్చే ఏడాది ఐఐహెచ్ టి ని స్కిల్ యూనివర్సిటీ కి తరలిస్తామని ప్రకటించడం గొప్ప విషయం అన్నారు. తెలంగాణలో రైతన్నలు నేతన్నలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తూ, నేతన్నలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను పరిష్కరించి, వారి జీవితాల్లో వెలుగులు నింపడానికి ముఖ్యమంత్రి కట్టుబడి ఉండటం ఇదంతా తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామార్తపు మురళి పోరాట కృషి వల్లనేనని మిట్ట కోల సతీష్ కుమార్ హర్షం వెలిబుచ్చారు. కుటుంబ పెద్దను కోల్పోయిన వారికి బీమా చెక్కులు అందించడం, ఐఐహెచ్ టి విద్యార్థులకు నెలకు 2500 రూపాయల చొప్పున స్కాలర్షిప్లను ఇవ్వడం శుభపరిణామమని మిట్టకోల సతీష్ కుమార్ అన్నారు.

# చాకలిఐలమ్మ 39వ వర్ధంతి..

## నివాళులు అర్పించిన ఎండి.పైమీద..

ప్రజావినికిడి,(ఎల్బీనగర్):



వీరనారి చాకలి,ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగాఎల్బీనగర్ చౌరస్తాలో ఆమె కు నివాళి అర్పించిన భారత జాతీయ మహిళా సమైక్యా ప్రధాన కార్యదర్శి ఎండి,పై మీద మాట్లాడుతూ, భూస్వాములను ఎదిరించి నిలిచిన ఐలమ్మ కు జోహార్లు అర్పించడం జరిగింది ఈనాటి మహిళలకు ఆమెఎంతో ఆదర్శం ప్రస్తుతం ఇప్పుడు జరుగుతున్న పరిస్థితులలో ఐలమ్మ లాగా ధైర్యంగా బ్రతకలేని పరిస్థితిలలో ఆమెను ఆదర్శవంతంగా తీసుకోవాలని ధైర్య సాహసాలతో ముందుకు సాగాలని చెప్పడం జరిగింది. సరోనగర్ మండల మహిళా కార్యదర్శి వీ కమల అలాగే మన్సూరాబాద్ మహిళా నాయకురాలు శోభ సారా పాల్గొన్నారు.

# పోరాట స్పూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక చాకలి ఐలమ్మ..

## నివాళులు అర్పించినఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల సురేందర్ యాదవ్..



ప్రజావినికిడి,(నాగోల్):మంగళవారం రోజు నాగోల్ డివిజన్ పరిధిలోని చాకలి ఐలమ్మ 39 వ వర్ధంతి సందర్భంగా నాగోల్ చౌరస్తా దగ్గర ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల సురేందర్ యాదవ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బెదిరింపులకు లొంగలేదు,కొట్టినా లొంగలేదుభూమి నాది, పంట నాది,మధ్యలో నీ పొలం..అంటూ పెద్దమనుషుల అరాచకాలపై మాటల తూటాలు పేల్చిన వీర స్వరం మహిళల్లో చైతన్యం రగిలించి కార్మికులను,రైతులను ఒక్కతాటిపైకి తీసుకొచ్చిన గొప్ప యోధురాలు చాకలి ఐలమ్మ అని సురేందర్ యాదవ్ కొనియాడారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.ర

# మద్యం మత్తులో యువకుడు వీరంగం..

**ప్రజావినికిడి, (శంషాబాద్):**
**సెప్టెంబర్ 10,**



శంషాబాద్ లో యువకుడు డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడి వీరంగం చేశాడు.శంషాబాద్ ట్రాఫిక్ పోలీస్ వాళ్ళు తొండూపల్లి టోల్ గెట్ దగ్గర వాహనాల తనికి నిర్వహిస్తుండగా అదే సమయంలో శంషాబాద్ నుంచి తొండపల్లి గ్రామం వైపు వస్తున్నటువంటి చాపల శివ తండ్రి వెంకటస్వామి, వయసు:25 సంవత్సరాలు వృత్తి: లేబరు, కింగ్ కాలనీ, మైలర్ దేవ్ పల్లి, రాజేంద్రనగర్ మండలం,వడ్డెమన్ విలేజ్,బిజీనాపల్లి మండల్,నగర్ కర్నూల్ డిస్ట్రిక్ట్ , చెందిన వ్యక్తి ప్యాషన్ బైక్ నెంబర్..ఏపీ 11ఏ.ఎల్ 3170 గల దాని పై శంషాబాద్ నుండి తొండూపల్లి కి వస్తుండగా వాహనాల తనికి లో బాగంగా చపల శివ యొక్క ప్యాషన్ బైక్ ను అపాగా అతను మద్యం మత్తులో ఉన్నట్టు అనిపించి అతనికి డ్రంకెన్ డ్రైవ్ టెస్ట్ చేయగా 157ఎం. జీ /100ఎం.ల్ గా వచ్చినది, వెంటనే శంషాబాద్ ట్రాఫిక్ పోలీస్ వారు అతను మద్యం సేవించి వున్న కారణంగా అతని బైక్ ను స్వాదినం చేసుకొని ఎవరైనా మద్యం సేవించని వ్యక్తిని తీసుకొని వస్తే నీ బైక్ నీకు ఇస్తాం అని తెలపాగా,కొద్ది సమయం తర్వాత అతను తానా శరీరం పై పెట్రోల్/కిరోసిన్ పోసుకొని వచ్చి కాల్చుకోవడం జరిగినది.అలాగే డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తున్న సమయంలో పోలీస్ వారి విదులకు ఆటంకం కాల్గిస్తూ నా బైక్ నాకు ఇవ్వక పోతే నేను ఆత్మ హత్య చేసుకుంటాను బెదిరించినడు, ఇట్టి చపల శివ పై మైలర్ దేవ్ పల్లి పి.యస్ లో క్రైమ్ కు సంబందించి క్రిమినల్ కేసు మరియు అతని పై సస్పెక్ట్ షీట్ కూడా కలదు ఇట్టి విషయం పై ట్రాఫిక్ పోలీస్ పిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం అని తెలిపారు.

# బీసీ రిజర్వేషన్ల నిర్ధారణకు మరో 3 నెలలు!

**(మొదటి పేజి తరువాయి)**
స్థానిక సంస్థల్లో రాజ్యాంగబద్ధమైన బీసీ కమిషన్‌తో రిజర్వేషన్లు స్థిరీకరించేలా ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయాలని న్యాయస్థానాన్ని వారు కోరారు. ఈ పిటిషన్లపై చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాసరావు ధర్మాసనం విచారణ చేపడుతోంది. స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలంటే 'వికాస్ కిషన్‌రావు గవాలీ వర్సెస్ స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర' కేసులో సుప్రీంకోర్టు నిర్దేశించిన ట్రిపుల్ టెస్ట్ అమలు తప్పనిసరి అని హైకోర్టు పేర్కొంది. "ట్రిపుల్ టెస్ట్‌లో మొదటిది.. స్థానిక సంస్థల్లో ఓబీసీ రిజర్వేషన్ల అమలు, ఫలితాలపై అధ్యయనం చేయడానికి పూర్తిస్థాయి రాజ్యాంగబద్ధమైన, డెడికేటెడ్ కమిషన్ ఉండాలి. రెండోది.. రాజ్యాంగబద్ధంగా ఏర్పాటైన డెడికేటెడ్ బీసీ కమిషన్ జనాభా నిష్పత్తికి అనుగుణంగా, వెనకబాటుతనం ఆధారంగా బీసీ రిజర్వేషన్లను నిర్ధారించాలి. మూడోది.. ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లన్నీ కలిపినా 50 శాతానికి మించకూడదు. రాజ్యాంగబద్ధమైన బీసీ కమిషన్ బీసీ రిజర్వేషన్లను నిర్ధారించకపోతే స్థానిక సంస్థల్లో కేవలం ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు మాత్రమే కొనసాగుతాయి" అని సుప్రీంకోర్టు నిర్దేశించిందని, దీనిని ఎప్పుడు అమలు చేస్తారని ఆగస్టు 27న హైకోర్టు ప్రశ్నించింది. హైకోర్టు ఆదేశాల మేరకు అడ్వకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి ప్రభుత్వాన్ని సంప్రదించారు. తాజాగా మంగళవారం వాదనలు వినిపిస్తూ.. సుప్రీంకోర్టు నిర్దేశించిన ప్రక్రియను పూర్తిచేసి బీసీ రిజర్వేషన్లను ఖరారు చేయడానికి మరో మూడు నెలల సమయం పడుతుందని తెలిపారు. అయితే ఈ పిటిషన్లు 2020లో దాఖలయ్యాయని, అప్పటినుంచి ఏం చేస్తున్నారని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు ప్రశ్నించారు. ఇంకా ఆలస్యం చేయడం సరికాదన్నారు. వాదనలు విన్న ధర్మాసనం.. ప్రభుత్వానికి సమయం ఇస్తూ పిటిషన్లను మూడు నెలలపాటు వాయిదా వేసింది. దీంతో మూడు నెలల్లో ట్రిపుల్ టెస్ట్ పూర్తయితే.. ఆ తరువాతే స్థానిక ఎన్నికలు నిర్వహించే అవకాశాలున్నాయి. అంటే కొత్త సంవత్సరం (2025)లోనే ఎన్నికలు జరగవచ్చున్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# పెండింగ్ లో ఉన్న పనుల వెంటనే ప్రారంభించాలి..

## జిహెచ్ఎంసి అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించిన కాంటెస్తెడ్ ఎమ్మెల్యే డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి..



ప్రజావినికిడి, (రాజేంద్రనగర్): సెప్టెంబర్ 10, రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో రాజేంద్ర నగర్ నియోజక వర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి జిహెచ్ఎంసి అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ,డివిజన్ పరిధిలోని లోని మంజూరు అయి పెండింగ్ లో ఉన్న పనుల పై సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. అదే విధంగా ముఖ్యంగా అవసరం ఉన్న చోట పనులను తక్షణమే ప్రారంభించాలని కార్పొరేటర్ అధికారులను ఆదేశించడం జరిగింది. డివిజన్ పరిధిలో పర్యటించి ప్రజలను అడిగి తెలుసుకొన్న పనులను భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ పైప్ లైన్,నూతన సీసీ రోడ్డు,బాక్స్,డ్రైనేజి వర్క్ నాలా పనులు, కాంట్రాక్టర్లు కి పెండింగ్ ఉన్న బిల్స్ సాంక్షన్ చేయించి,కొత్త పనులను ప్రారంభించాలని కార్పొరేటర్ అధికారులను ఆదేశించడం జరిగింది. గత నెలలుగా డివిజన్ పరిధిలోని పెండింగ్ లొన్న అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఈ మధు సుదన్ రెడ్డి,ఏఈ నరసింహ మూర్తి,జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్,తదితరులు పాల్గొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# షాద్ నగర్ మీడియా శిఖరం..

# షెహెన్ షా పేపర్ శ్రీనన్న జన్మదిన వేడుకలు..

**ఘనంగా అక్షర యోధుడు అవిశ్రాంత శ్రామికుడు..గుడిపల్లి శ్రీనివాస్ అలియాస్(పేపర్ శ్రీనన్న) పుట్టినరోజు వేడుక..**

**పట్టణం లోని ఆయన స్వగృహం లో జర్నలిస్టుల బృందం పేపర్ శ్రీనన్న యువసేన అభిమాన సంఘం ఆధ్వర్యంలో సంబరాలు..**



ప్రజావినికిడి,(షాద్ నగర్):
షాద్ నగర్ నియోజకవర్గం వ్యాప్తంగా పత్రిక రంగం లో తనకంటూ ఓ ప్రత్యేక ఒరవడి సృష్టించుకొని తండ్రి నుండి వరసత్వంగా వచ్చిన పత్రిక రంగాన్ని ఆయన ఆశయ సాధనలో భాగంగా షాద్ నగర్ మీడియా సామ్రాజ్యంలో మకుటం లేని మహారాజుగా పత్రిక రంగం లో తన సేవలకు గాను పేపర్ అనే పదాన్ని తన ఇంటి పేరుగా మలచుకొని రాజకీయ నాయకులకు పేపర్ శ్రీను గా యువతకు యూత్ ఐకాన్ పేపర్ శ్రీనన్న గా మీడియా రంగం లోని (%ఖఔజీ ×జీఖ%) జర్నలిస్ట్ సంఘం లో జిల్లా మరియు రాష్ట్ర స్థాయి లో తాను ఆధిరోహించిన పదవులకు వన్నె తెస్తూ నూతనంగా మాఫిషియల్ రాష్ట్ర కన్వీనర్ గా బాధ్యతలు స్వీకరించడం శుభ పరిణామం అని కొనియాడుతూ,మంగళవారం పుట్టినరోజు జరుపుకోవడం తన ఆత్మీయ మిత్రులు సోదరులు ఆయన అభిమానులు మర్చిపోలేని రోజుగా కీర్తిస్తూ మీడియా రంగంలో ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరుకుంటూ జన్మదిన సంబరం అంబరాన్ని తాకేల భారీ గజ మాలతో బాణసంచాలు పేల్చి సంబరాలు నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నో సేవలు చేశానని రాబోయే రోజుల్లో మరిన్ని సేవలతో సమాజ శ్రేయస్సు కు పాటు పడతానని ఎన్ని ఆటాంకలు ఆవరోదాలు వచ్చిన వెనుదిరిగి చూసే ప్రసక్తే లేదని తనను నమ్ముకున్న వారికీ అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.తనపై ఇంత అభిమానం చూపుతూ జన్మదిన వేడుక నిర్వహించడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేశారు.

## నువ్వుల బండలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో

# పిల్లలకు ఆటలపోటీలు..


**హాజరైన జైపూరి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్‌కార్యదర్శి రాహుల్ పోతని..**





ప్రజావినికిడి,(నాగోల్): గణపతి నవరాత్రుల సందర్భంగా నువ్వుల బండలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించడం జరిగినది ఈ యొక్క కార్యక్రమానికి,గణేష్ ఉత్సవ కమిటీ పిలుపుమేరకు జైపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున ప్రధాన కార్యదర్శి రాహుల్ పోతని ముఖ్య అతిథిగా విచ్చేసి,తన వంతు సహాయంతో పిల్లలను ప్రోత్సహిస్తూ బహుమతులు తీసుకువెల్లి గణేష్ ఉత్సవ గణేష్ ఉత్సవ కమిటీ కి అందజేయడం జరిగినది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజించాలి అని ఆయన అన్నారు,ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులు చదువుల తో పాటు అలాగే ఆట పోటీల్లో కూడా ముందంజలో ఉండాలని మీ భవిష్యత్తులో సమాజానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో రాఘవాచారి,రవి, సంతోష్,లక్ష్మణ్, వెంకట్,రమేష్, వంశీకృష్ణ,కమిటీ సభ్యులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## జాంగిర్ నగర్ వినాయక యువజన సంఘం శ్రీధర్ టీం ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
నగర్ కాలనీలోని వినాయక యువజన సంఘం శ్రీధర్ టీం ఆధ్వర్యంలో ఆదివారం నాడు ఎంతో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వేములయ్య గౌడ్, సంజయ్, జిట్టా రాజశేఖర్ రెడ్డి పాల్గొని విగ్నేశ్వరుని దర్శించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈ విధంగానే వినాయకుని నెలకొల్పి ఘనమైన పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం ఎంతో పెద్ద ఎత్తున నిర్వహిస్తామన్నారు. దాదాపుగా 1600 మందికి పైగా ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారని అన్నారు. ఆ విగ్నేశ్వరుడు దేవళం ప్రజలందరూ బాగుండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, ప్రతాప్, వీరేష్,ఉదయ్ శ్రీనివాస్,సాయి కిరణ్, నరసింహారెడ్డి,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సొసైటీలతో సంబంధం లేకుండా

# అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలం..

## మీడియా అకాడమీ చైర్మన్.. కే.శ్రీనివాస్ రెడ్డి




ప్రజావినికిడి,(హైదరాబాద్):
ప్రభుత్వ నిబంధన మేరకు సొసైటీలతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలం అందుతుందని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శిగా కలుకూరి రాములు పదవీ బాధ్యతల స్వీకారోత్సవ కార్యక్రమాన్ని బషీర్‌బాగ్‌లోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,18 ఏళ్ల గోస సీఎం చేతుల మీదుగా జవహార్ లాల్ నెహ్రూ సొసైటీకి స్థలం అప్పగింత పత్రాలతో తీరిందని అన్నారు. ఇతర జర్నలిస్టులు ఎలాంటి అనుమానాలు అపోహలకు గురికావొద్దని కోరారు.కొందరు జర్నలిస్టులు తాము ఎలాంటి హౌసింగ్ సొసైటీలలో సభ్యులుగా లేమని తమ పరిస్థితి ఏంటని ఆందోళన చెందుతున్న విషయం తన దృష్టికి వచ్చిందని అన్నారు. నిబంధనల మేరకు వర్కింగ్ జర్నలిస్టుగా పని చేస్తున్న ప్రతి ఒక్కరికీ అక్రిడిటేషన్‌తో సంబంధం లేకుండా,సొసైటీలతో సంబంధం లేకుండా దరఖాస్తులు ప్రభుత్వం స్వీకరిస్తుందని స్పష్టం చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో యూనియన్ కీలక పాత్ర పోషిస్తుందని వెల్లడించారు.గతంలో జర్నలిస్టులకు జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, గోపనపల్లిలో ఇళ్ల స్థలాలు వచ్చాయన్న, అక్రిడేషన్ల సౌకర్యం వచ్చిందంటే అదికేవలం యూనియన్ చేసిన పోరాటాలే అని, ఇందుకు దేశోద్ధారక భవన్ వేదిక అని గతంలో చేసిన పోరాటాలను ఆయన గుర్తు చేశారు.ప్రతి జర్నలిస్టు వృత్తి ధర్మాన్ని పెంపొందించుకుంటూ సమాజంలో తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.

యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.విరాహత్ అలీ మాట్లాడుతూ, రాష్ట్రంలోని ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులను ఏకం చేసి త్వరలోనే ప్రత్యేకంగా ఎలక్ట్రానిక్ మీడియా సదస్సును నిర్వహిస్తామని వెల్లడించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిష్పక్షపాతంగా పోరాటాలు చేసేది టీయూడబ్ల్యూజే అన్నారు.హెచ్‌యూజే అధ్యక్షుడు శిగా శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి రాంనారాయణ,స్టీరింగ్ కమిటీ సభ్యులు మాజిద్, రాష్ట్ర కోశాధికారి మోతే వెంకట్ రెడ్డి,కార్యదర్శి యాదగిరి, జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు కిరణ్ కుమార్,చిన్న పత్రికల సంఘం అధ్యక్షుడు యూసుఫ్ బాబు,ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి రవికాంత్ రెడ్డి,హెచ్ యూజే ప్రధానకార్యదర్శి షౌకత్,యూనియన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు,హరి, నాగరాజు గౌడ్,హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్బీనగర్ లో నీలగిరి కిచెన్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
కామినేని పక్కన మనసురాబాద్ వెళ్లే రోడ్డులో నీలగిరి కిచెన్ నిర్వాహకులు రామకిషన్ రావు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రామకిషన్ రావు మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా ఈ సంవత్సరం నుండే అన్నదాన కార్యక్రమం ప్రారంభించామని అన్నారు. ఇలాగే ప్రతి సంవత్సరం కొనసాగిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.ఆ విగ్నేశ్వరుడు దయ వల్ల అందరూ బాగుండాలని కోరారు.

# యాక్సిస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులకు ఝలక్




హైదరాబాద్, సెప్టెంబర్ 10,ప్రజావినికిడి:
ప్రముఖ ప్రైవేట్ రంగ బ్యాంకులైన యాక్సిస్ బ్యాంక్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్‌లకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (మంగళవారం) భారీ జరిమానా విధించింది. బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్ నిబంధనలను పాటించకపోవడం, డిపాజిట్లపై వడ్డీ, కేవైసీ, వ్యవసాయ రుణాలకు సంబంధించి మార్గదర్శకాలు పాటించకపోవడంతో యాక్సిస్ బ్యాంక్‌పై రూ.1.91 కోట్లు ఆర్‌బీఐ జరిమానా విధించింది.అదేవిధంగా డిపాజిట్లపై వడ్డీ, బ్యాంకు రికవరీ ఏజెంట్లు, బ్యాంక్ కస్టమర్ సర్వీసులకు సంబంధించి నిబంధనలు పాటించకపోవడంతో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌కు రూ.కోటి జరిమానా వేసినట్లు ఆర్‌బీఐ తెలిపింది. చట్టపరమైన, నియంత్రణ నిబంధనలను ఉల్లంఘించినందుకు ఈ రెండు బ్యాంకులకు మొత్తం రూ.2.91 కోట్ల జరిమానా విధించినట్లు ఆర్‌బిఐ తెలిపింది.


# కరీంనగర్-హసన్‌పర్తి రైల్వేలైన్‌కు అనుమతివ్వండి

## :రైల్వే మంత్రికి బండి సంజయ్ వినతి



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10,ప్రజావినికిడి:
: కరీంనగర్-హసన్‌పర్తి కొత్త రైల్వేలైన్ ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) సిద్ధమైందని, నిర్మాణ పనులకు అనుమతి ఇవ్వాలని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కోరారు.మంగళవారం ఢిల్లీలో అశ్వినీ వైష్ణవ్‌ను బండి సంజయ్ కలిసి వినతిపత్రం అంజేశారు. కరీంనగర్ నుంచి హసన్‌పర్తి వరకు 61.8 కి.మీ. మేర నిర్మించనున్న కొత్త రైల్వేలైన్‌కు రూ.1415 కోట్లు వ్యయమవుతుందని, ఈ మేరకు డీపీఆర్ సిద్ధమైందని తెలిపారు. రైల్వే బోర్డులో ఈ అంశం పెండింగ్‌లో ఉందని, తక్షణమే ఆమోదం తెలపాలని కోరారు.దీంతోపాటు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఉప్పల్ రైల్వే స్టేషన్‌ను అప్‌గ్రేడ్ చేయాలని, జమ్మికుంట స్టేషన్ వద్ద దక్షిణ ఎక్స్‌ప్రెస్ రైలు ఆగేలా అధికారులను ఆదేశించాలని కోరారు. ఉప్పల్ స్టేషన్ అప్‌గ్రేడ్‌లో భాగంగా ప్లాట్ ఫాం, రైల్వేస్టేషన్ భవనాన్ని ఆధునీకరించాలని, కొత్త రైల్వే సేవలను ప్రవేశపెట్టాలన్నారు. సోలార్ ప్యానెళ్లను అమర్చాలని, టికెట్ కౌంటర్, లగేజీ నిర్వహణ వ్యవస్థను మెరుగుపర్చాలని, అలాగే, ఉప్పల్ రైల్వేస్టేషన్ ఆధునీకరణకు నిధులివ్వాలని కోరారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక




# మైత్రీ దూకుడు వేరే లెవల్.. ఒకేసారి 3 సినిమాలతో!

సూపర్ స్టార్ మహేష్ బాబు శ్రీమంతుడు మూవీతో నిర్మాణ సంస్థగా మైత్రీ మూవీ మేకర్స్ టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఫస్ట్ మూవీతో మంచి సక్సెస్ అందుకున్న ఆ సంస్థ.. ఇప్పుడు టాప్ ప్రొడక్షన్ హౌస్ గా మారింది. స్టార్ హీరోలతో ఎన్నో సినిమాలు చేసి బ్లాక్ బస్టర్ హిట్లు అందుకుంది. ఇప్పుడు భారీ బడ్జెట్ తో మరిన్ని సినిమాలు చేస్తోంది. త్వరలోనే అనేక చిత్రాలను విడుదల చేయనుంది. ఓ వైపు భారీ బడ్జెట్ తో సినిమాలు తీస్తూ.. మరోవైపు కాన్సెప్ట్ ఓరియెంటెడ్ చిత్రాలను నిర్మిస్తూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది. లైనప్ లో బోలెడు సినిమాలను ఉంచింది. ప్రస్తుతం ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుష్ప-2, ప్రభాస్- హను రాఘవపూడి మూవీ సహా ఎన్నో భారీ బడ్జెట్ సినిమాలు రూపొందిస్తోంది. ఇప్పటికే కొన్ని సెట్స్ పై ఉండగా.. మరికొన్ని ప్రాజెక్టుల షూటింగ్ లు త్వరలోనే స్టార్ట్ కానున్నాయి. మధ్యలో కొన్ని ఫ్లాపులు వస్తున్నా.. వరుసగా హిట్లు అందుకుంటోంది మైత్రీ సంస్థ. అయితే నిర్మాణం విషయంలో ఫుల్ జోష్ పై ఉన్న మైత్రీ మూవీ మేకర్స్.. డిస్ట్రిబ్యూషన్ రంగంలో కూడా ఇప్పుడు తన సత్తా చాటుతోంది. నైజాం ఏరియాకు గాను అనేక చిత్రాల థియేట్రికల్ హక్కులను దక్కించుకుంటోంది. ఇండిపెండెన్స్ డే కానుకగా రిలీజ్ అయిన మిస్టర్ బచ్చన్, డబుల్ ఇస్మార్ట్, తంగలాన్ చిత్రాల రైట్స్ ను అందుకుంది. సినిమా రిజల్ట్స్ పక్కన పెడితే.. వరుస మూవీలను థియేటర్లలో విడుదల చేస్తోంది. గత వారం దళపతి విజయ్ ది గోట్ మూవీ రిలీజ్ చేసిన మైత్రీ సంస్థ.. ఈ వారం మరో మూడు చిత్రాలను విడుదల చేయనుంది. సెప్టెంబర్ 13వ తేదీన బ్లాక్ బస్టర్ హిట్ మత్తు వదలరా సీక్వెల్ ను ప్రేక్షకుల ముందుకు తీసుకురానుంది. ఇప్పటికే ఆడియన్స్ లో మంచి అంచనాలు నెలకొల్పిన మత్తు వదలరా-2ను రిలీజ్ చేయనుంది. దిలీప్ ప్రకాష్, రెజీనా నటించిన ఉత్సవం మూవీని కూడా తీసుకు రానుంది. ఆ సినిమాలో బ్రహ్మానందం, నాజర్, ప్రకాష్ రాజ్ వంటి అనేక మంది భాగమయ్యారు. అదే సమయంలో మాలీవుడ్ స్టార్ హీరో టోవినో థామస్ లేటెస్ట్ మూవీ ఏఆర్ ఎం మూవీని కూడా మైత్రీ సంస్థ విడుదల చేయనుంది. ఫాంటసీ జోనర్ లో తెరకెక్కుతున్న ఆ సినిమా ట్రైలర్.. మంచి విజువల్స్ కంటెంట్ తో ఆడియన్స్ లో పాజిటివ్ బజ్ క్రియేట్ చేసింది. అయితే 2018 మూవీతో టోవినో థామస్ తెలుగులో స్పెషల్ ఫ్యాన్ బేస్ దక్కించుకున్నారు. మరి మూడు సినిమాలతో వస్తున్న మైత్రీ.. ఎలాంటి హిట్లు అందుకుంటుందో వేచి చూడాలి.

# గాంధారి'గా తాప్సీ ప్రతీకార మిషన్



హసీన్ దిల్‌రూబా' విజయం తర్వాత తాప్సీ పన్ను మరోసారి స్టార్ రైటర్ కనికా ధిల్లాన్‌తో కలిసి ఓ ప్రాజెక్ట్ కోసం పని చేస్తోంది. తాజాగా ఈ జోడీ 'గాంధారి' అనే కొత్త చిత్రాన్ని ప్రకటించింది. యాక్షన్-థ్రిల్లర్ విభిన్నమైన ప్రేమకథను ఆవిష్కరించనుందని చెబుతున్నారు. ఇది తల్లి బిడ్డల మధ్య ఉన్న గాఢమైన బంధం, శత్రువుపై ప్రతీకారం నేపథ్యంలో రక్తి కట్టించనుందిట. కనికా ధిల్లాన్ రచించిన 'హసీన్ దిల్‌రూబా' ఫిల్మ్ ఫ్రాంచైజీలో ఇప్పుడు మరోసారి మరపురాని బోల్డ్ పాత్రలో కనిపించేందుకు తాప్సీ మరోసారి ఉత్సాహంగా బరిలోకొస్తోంది. గాంధారిగా కనికరంలేని సంకల్పంతో ముందడుగు వేస్తానని అంటోంది. ఇది గ్రిప్పింగ్ మిస్టరీ.. హై ఎనర్జీతో కూడుకున్న రివెంజ్ డ్రామాతో రక్తి కట్టిస్తుందని తెలుస్తోంది. గాంధారిగా తాప్సీ పన్ను మిషన్ ఏమిటన్నది తెరపైనే చూడాలి. ఈ మిషన్‌లో భయంకరమైన తల్లిగా తను కనిపించనుంది. మేటి రచయిత కనికా ధిల్లాన్‌తో తిరిగి కలిసి పని చేయడం గురించి మాట్లాడుతూ తాప్సీ పన్ను ఇలా అన్నారు. కనికా, నేను కలిసి ఒక చిత్రానికి పని చేయడానికి వచ్చినప్పుడు ఒక ప్రత్యేకమైన మ్యాజిక్ జరుగుతుందని తాప్సీ ఆనందంగా తెలిపింది. ఇంకా ఇతర వివరాలు వెల్లడిస్తూ.."గాంధారితో మేము 9 సంవత్సరాల క్రితం చేసిన దిల్ రుబాలోని గాంభీర్యాన్ని మరోసారి తెరపైకి తేవడానికి థ్రిల్లింగ్‌గా ఉన్నాం. ఇంతకాలం అలాంటి ఒక మంచి పాత్ర కోసం ఎదురు చూసాను. ఒక గూఢచారి తరహాలో ఘాఢత నిండిన పాత్ర కోసం ఇన్నాళ్లుగా వెతుకుతున్నాను. పగతో రగిలిపోయే తల్లిగా ప్రత్యేకత నిండిన పాత్రలో కనిపిస్తాను. ఇది శక్తివంతమైన కథనంతో బోల్డ్ అంశాలను స్పృశిస్తుంది" అని తెలిపింది. కనికా ధిల్లాన్ ఈ కొత్త ప్రాజెక్ట్ గురించి మాట్లాడారు. "మా చిత్రం ఫిర్ ఆయీ హస్సీన్ దిల్‌రూబా ప్రేక్షకుల నుంచి గొప్ప ప్రేమ ఆదరణను అందుకుంది. ఆ తర్వాత తాప్సీతో గాంధారి ప్రారంభించడం సృజనాత్మకమైన హోమ్‌కమింగ్‌గా అనిపిస్తుంది. ఈ చిత్రం ఒక తల్లి అచంచలమైన ప్రేమ, క్రూరత్వం అనే అంశాలతో రక్తి కట్టిస్తుంది. పులి పిల్లతో గొడవ పెట్టుకోకండి.. ఎందుకంటే ఆమె మిమ్మల్ని నాశనం చేస్తుంది! తాప్సీ - నేను మొదటిసారిగా ఒక ఆవేశపూరిత-రా-యాక్షన్ థ్రిల్లర్ కోసం కలిసి పని చేస్తున్నాం! ప్రతీకారం, విముక్తి కి సంబంధించిన శక్తివంతమైన కథను తెరపైకి తీసుకురావాలని ఉత్సాహంగా ఉన్నాం. నెట్‌ఫ్లిక్స్ సృజనాత్మక సరిహద్దులను అధిగమించడానికి ఈ కథనాన్ని దాని నిజమైన రూపంలో ప్రదర్శించడానికి మాకు స్వేచ్ఛను ఇచ్చింది. మన ప్రేక్షకులు ఈ భావోద్వేగంతో కూడిన, యాక్షన్‌తో కూడిన - థ్రిల్లింగ్‌గా సాగే గాంధారిని తెరపై ఆస్వాధించడానికి వేచి చూస్తారని భావిస్తున్నాం" అని అన్నారు. గాంధారి విడుదల తేదీని ఇప్పటి వరకు ప్రకటించలేదు.

# దేవర ట్రైలర్: ధైర్యాన్ని చంపే భయం అతడు

జూనియర్ ఎన్టీఆర్ దేవర సినిమా ఈనెల 27వ తేదీన గ్రాండ్ గా విడుదల కాబోతున్న విషయం తెలిసిందే. ఇక సినిమాకు సంబంధించిన ప్రమోషన్స్ జోరుగా కొనసాగుతున్నాయి. బాలీవుడ్ నుంచే అసలు హడావిడి మొదలుపెట్టేశారు. ఇక ఫ్యాన్స్ తో పాటు చాలామంది సినీ అభిమానులు ఎంతో ఆత్రుతగా ఈ సినిమా ట్రైలర్ కోసం ఎదురు చూస్తూ ఉన్నారు. మొత్తానికి ఆ సమయం రానే వచ్చేసింది. సినిమా ట్రైలర్ మాస్ ఆడియన్స్ ను ఆకట్టుకునే విధంగా కొరటాల శివ డిజైన్ చేసినట్లుగా అనిపిస్తోంది. ముఖ్యంగా ఇందులో యాక్షన్ డోస్ అయితే అసలు ఏ మాత్రం తక్కువ ఉండదు అని అర్థమవుతుంది. రెండు విభిన్నమైన పాత్రలలో జూనియర్ ఎన్టీఆర్ ఈ సినిమాలో కనిపించబోతున్నాడు. ముఖ్యంగా దేవర పాత్ర చాలా వైలెంట్ గా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. ప్రకాష్ రాజ్ వాయిస్ ఓవర్ తో ట్రైలర్ మొదలవుతుంది. భయం అంటే తెలియని భైరా అతని సైన్యం, మనుషులను చంపేందుకు మొండి ధైర్యంతో కనిపిస్తున్నారు. ఇక వారిని ఎదిరించే యోధుడిగా జూనియర్ ఎన్టీఆర్ ఈ సినిమాలో కనిపించబోతున్నాడు. ముఖ్యంగా అతను చెప్పిన డైలాగ్స్ కూడా చాలా పవర్ ఫుల్ గా ఉన్నాయి. శత్రువు ధైర్యానికే భయాన్ని చూపించే పవర్ఫుల్ హీరోగా అతను హైలెట్ కాబోతున్నట్లు ట్రైలర్లో చాలా క్లారిటీగా చూపించారు. అలాగే పవర్ఫుల్ ఫ్లాష్ బ్యాక్ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో ఫ్యాన్స్ కు అయితే ఈ సినిమా ఫుల్ మీల్స్ ఇవ్వబోతున్నట్లుగా అర్థమవుతుంది. ఇప్పటివరకు సినిమాపై ఉన్న అంచనాలు ఈ ట్రైలర్ ద్వారా మరొక రేంజ్ కు వెళతాయి అని చెప్పవచ్చు. ఒక పాత్రలో జూనియర్ ఎన్టీఆర్ తండ్రిగా మరొక పాత్రలో కొడుకు కనిపించబోతున్నట్లుగా అర్థమవుతుంది. అంతేకాకుండా దేవర పాత్రలో ధైర్యవంతుడిగా మరొక పాత్రలో చాలా సౌమ్యుడిగా ఎన్టీఆర్ కనిపించబోతున్నట్లుగా తెలుస్తోంది. ఇక జాన్వి కూడా ఒక పల్లెటూరి అమ్మాయిలాగా చాలా కొత్తగా కనిపిస్తోంది. మరోవైపు సైఫ్ అలీఖాన్ కూడా తనలోని రాక్షసత్వాన్ని చాలా బలంగా చూపించబోతున్నట్లు ఒకటి రెండు సీన్లతోనే అర్థమవుతుంది. సినిమాలో శ్రీకాంత్ అజయ్ లాంటి టాలీవుడ్ నటులు ప్రత్యేకమైన పాత్రలలో కనిపించబోతున్నారు. అంచనాలకు ఎక్కడ తగ్గకుండా సినిమాలో విజువల్స్ ఉండనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా సముద్రానికి సంబంధించిన సన్నివేశాలు కూడా ఎంతగానో అట్రాక్ట్ చేస్తున్నాయి. ట్రైలర్ చివరలో జూనియర్ ఎన్టీఆర్ ఏకంగా ఒక సొర చేపతోనే సవారీ చేయడం ఫాన్స్ కు కిక్కిచ్చే సీన్ అని చెప్పవచ్చు. సినిమా కథపై కూడా దర్శకుడు ఒక క్లారిటీ ఇచ్చేశాడు. అయితే జూనియర్ ఎన్టీఆర్ రెండు పాత్రల్లో ఉండే ట్విస్ట్ ఏమిటి అనేది సినిమాలోనే చూడాలి. చూస్తుంటే బాక్స్ ఆఫీస్ వద్ద తప్పకుండా మొదటి రోజు ఈ సినిమా ఊహించని రేంజ్ లో కలెక్షన్స్ అందుకుంటుంది అని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. మరి ఈ ట్రైలర్ మిగతా భాషల్లో ఏ స్థాయిలో క్లిక్ అవుతుందో చూడాలి






# రానా.. రొటీన్ గా కాకుండా..

రానా దగ్గుబాటి ఓ వైపు హీరోగా, క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా, విలన్ గా సినిమాలు చేస్తూ స్టార్ యాక్టర్ గా తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ క్రియేట్ చేసుకున్నారు. కేవలం హీరోగానే చేస్తానని మడికట్టుకొని కూర్చోకుండా బలమైన క్యారెక్టర్స్ ఎంచుకుంటున్నారు. ప్రస్తుతం రానా విలన్ గా నటించిన వేట్టయాన్ రిలీజ్ కి రెడీ అవుతోంది. సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా జ్ఞాన్ వేల్ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. దసరాకి ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకొస్తోంది.ఇదిలా ఉంటే రానా నిర్మాణ భాగస్వామిగా చేసిన 35 చిన్న కథ కాదు తాజాగా ప్రేక్షకుల ముందుకొచ్చి పాజిటివ్ టాక్ సొంతం చేసుకుంది. ఈ మధ్య కాలంలో వచ్చిన బెస్ట్ కంటెంట్ మూవీస్ లో ఇది ఒకటనే మాట వినిపిస్తోంది. సినిమాకి డీసెంట్ కలెక్షన్స్ వస్తున్నాయి. తక్కువ బడ్జెట్ తో తెరకెక్కిన ఈ సినిమాకి రోజు రోజుకి ఆదరణ పెరుగుతూ ఉండటంతో మంచి కలెక్షన్స్ వస్తాయని తెలుస్తోంది. గతంలో రానా దగ్గుబాటి కేరాఫ్ కంచరపాలెం అనే సినిమాకి నిర్మాణ భాగస్వామిగా మారి రిలీజ్ చేశారు. అది ఎంత పెద్ద హిట్ అయ్యిందో అందరికి తెలిసిందే. చాలా కాలం నుంచి ప్రొడ్యూసర్ గా కూడా అడుగులు వేయాలని రానా అనుకుంటున్నారు. 35 చిన్న కథ కాదు సినిమా హిట్ కావడంతో ఇప్పుడు నిర్మాతగా మరిన్ని ప్రాజెక్ట్స్ లలో భాగం కావాలని రానా అనుకుంటున్నారు. స్పిరిట్ మీడియా బ్యానర్ తో నిర్మాణ భాగస్వామిగా రానా ప్రయాణం చేయాలని డిసైడ్ అయ్యారు.. 35 చిన్న కథ కాదు తర్వాత ఇప్పుడు దుల్కర్ సల్మాన్ హీరోగా మొదలైన కాంత సినిమాకి రానా నిర్మాణ భాగస్వామిగా మారాడు. దుల్కర్ సల్మాన్ ఈ చిత్రానికి మరో నిర్మాతగా ఉన్నారు. ఇద్దరు కలిసి కాంత చిత్రాన్ని మల్టీ లింగ్వల్ ప్రాజెక్ట్ గా నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో మరో హీరోగా కూడా రానా దగ్గుబాటి నటిస్తూ ఉండటం విశేషం. ఇదిలా ఉంటే కంటెంట్ బేస్డ్ కథలతో తెరకెక్కే సినిమాలకి నిర్మాణ భాగస్వామిగా చేయాలని రానా అనుకుంటున్నాడంట. ఇకపై రెగ్యులర్ గా స్పిరిట్ మీడియా బ్యానర్ నుంచి మూవీస్ వచ్చే అవకాశం ఉందని ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తోంది. రానా నిర్మాణ భాగస్వామిగా ఉంటే ఆ చిత్రాలకి ప్రమోషన్ కూడా గట్టిగా అవుతుంది. రానా ఐడియాలజీ చాలా డిఫరెంట్ గా ఉంటుంది. క్రియేటివ్, రియలిస్టిక్ ఐడియాలతో తెరకెక్కే కథలకి రానా ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి ప్రమోట్ చేస్తాడు. ఇప్పుడు తన బ్యానర్ లో కూడా అలాంటి కథలనే ప్రొడ్యూస్ చేయాలని అనుకుంటున్నారంట.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613